నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 25, జనవరి 2024




## బంగారు పతకం సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు

- అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల...



2 లో..

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు
# పగడ్బంధీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్)** - గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ప్రగతిమైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లును పరిశీలించి అధికారులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రగతి మైదానంలో జరుగనున్న గణతంత్ర వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని చెప్పారు.

## పొంగులేటి,భట్టి లను కలిసిన కలిసిన కాంగ్రెస్ నాయకులు

- గోళ్ళపాడు మంగళగూడెం రోడ్డు మరమ్మతుల కొరకు వినతిపత్రం



2 లో..

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జీర్ణించుకోలేక ప్రత్యర్థులు విమర్శలు చేస్తున్నారు

మంత్రి తుమ్మల



8 లో..

## మన ఊరు మనబడి పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

# పామాయిల్‌కు గిట్టుబాటు ధర కల్పించాలి

- మంత్రి తుమ్మలను కలిసిన ఆంధ్ర, తెలంగాణ పామాయిల్ రైతులు..

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)**
పామాయిల్ గిట్టుబాటు ధర లేకపోవడంతో పామాయిల్ రైతులు మరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల పామాయిల్ రైతులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, చేనేత మార్కెటింగ్ శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కలిసి వారి గోడును వెళ్ళబుచ్చారు. మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామంలో మంగళవారం పామాయిల్ రైతుల సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశారు.



2 లో..

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాటు చేయాలి



వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు వీక్షణకు ఆకర్షణీయంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల విద్యార్థులతో దేశభక్తికి సంబంధించిన గీతాలపై సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు క్రమ పద్ధతిలో జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని విద్యాశాఖాధికారికి సూచించారు. వేడుకలకు విచ్చేయు ఆహుతులకు సీట్స్ ఏర్పాటు చేయాలని, కేటాయించిన సీట్స్ లో కూర్చోడానికి వీలుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రోటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాటు చేయాలని, పరేడ్ గ్రౌండ్, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటులో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఉండాలని చెప్పారు. వేడుకల కార్యక్రమం మినిట్ టు మినిట్ ఎప్పటి కపుడు ప్రకటించేందుకు వీలుగా వ్యాఖ్యాతలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి లబ్ధిదారులకు అసెట్స్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేజిని పూలతో అందంగా ముస్తాబు చేయాలని ఉద్యాన అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈఈ భీంలా, ఇరిగేషన్ ఈఈ అర్జున్, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, ఆర్డీవో శిరీష, మున్సిపల్ కమిషనర్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – ముంబైలో డిసెంబర్ 20 నుంచి 24 వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన గాలి రామ్మోహన్‌రావు (ఐటిసి రిటైర్డ్ ఎంప్లాయి) అనే క్రీడాకారుడు బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నాడు... ఈ క్రీడాకారుడు గతంలో కూడా జాతీయస్థాయిలో 4 బంగారు పథకాలను సాధించారు.. ఈ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారుని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అభినందించడం జరిగింది. అంతేకాకుండా తర్వాత జరగబోయే ఇంటర్నేషనల్ పోటీల్లో కూడా రాణించాలని సూచించారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి ని కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైనటువంటి మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు క్రీడా పరంగా పేరు తీసుకు వస్తున్నటువంటి రామిరెడ్డి, రామ్మోహన్‌రావును ఆమె అభినందించారు.

## మన ఊరు మనబడి పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. బుధవారం పాత పాల్వంచలోని ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. పనులు నత్త నడకన జరుగుతున్నాయని వేగవంతం చేయాలని పర్యవేక్షణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాల, అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశీలించారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాల, అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రం చేపించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, పంచాయతి రాజ్ డీఈ వెంకటేశ్వర రావు, సిడిపిఓ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటి,భట్టి లను కలిసిన......

## – గోళ్ళపాడు మంగళగూడెం రోడ్డు మరమ్మతుల కొరకు వినతిపత్రం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ సెక్రటేరియట్ నందు బుధవారం ఖమ్మం రూరల్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఖమ్మం రూరల్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది వీరారెడ్డి పల్లెగూడెం నుంచి మంగళగూడెం మరియు గోళ్ళపాడు నుండి గూడూరుపాడు వరకు బీటీ రోడ్ వేయగలరని వినతి పత్రం మంత్రులు పొంగులేటి భట్టి కు అందజేశారు. రోడ్ల పరిస్థితి గురించి రహదారులు అధ్వానంగా మారాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్రఅవస్థలు పడుతున్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన ఆర్‌అండ్‌బీ రహదారులు సైతం దెబ్బతిని గోతులుగా మారి దీనికితోడు ఎత్తుపల్లాలుగా మారిన రోడ్లలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. డీఈ నుంచి ఆపై స్థాయి అధికారికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు అందుబాటులో స్థానిక పరిస్థితులకు అనగుణంగా తక్షణ మరమ్మతులు వెంటనే పనులు చేపట్టాలని సూచించారు. రవాణా సౌకర్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందికి గురి కకూడదని అధికారులకు ఆర్ అండ్ బి శాఖ మంత్రికి గుర్తు చేశారు. మంత్రులను కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డ నాగేశ్వరరావు జూకంటి సంగయ్య బాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఇంక్లైన్ పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన సదస్సు.

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కార్మిక ప్రాంతం మండలపరిధిలోని శ్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీలో రుద్రంపూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ దేశంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సదస్సులో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన బీమా పథకం, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం తదితర పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఇంక్లైన్ పంచాయతీ గ్రామ సర్పంచ్ అంగొత్ మోతి, ఉప సర్పంచ్ గుల్ల ఈశ్వర్, గ్రామ కార్యదర్శి ఎస్.కె. మదర్ భాష, వార్డు మెంబర్లు హీరాలల్,లక్ష్మి, బిజెపి చుంచుపల్లి మండల కార్యదర్శి రాయుడు నాగేశ్వరరావు, సిపిఐ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, శ్రీ ఇంక్లైన్ పిహెచ్సి డాక్టర్ కీర్తి, ఏఎన్ఎం శాలి,అంగన్వాడి సిబ్బంది పద్మ,జ్యోతి, పంచాయతీ సిబ్బంది కనక తారా,పూర్ణ,విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు.

ఆళ్ళపల్లి , సూర్య (మేజర్‌న్యూస్) – జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అనంతొగు కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ వి పద్మ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి , డిటి అనూష సిడిపిఓ అరుణ కుమారి వైద్యాధికారి రేవంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బాలికలు వివిధ నృత్య ప్రదర్శనలు ఆటలు పాటలతో అలరించారు. అనంతరం జరిగిన సమావేశంలో బాలికలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమాజంలో బాలికల పట్ల మహిళల పట్ల జరుగుతున్న దురాగతాలు అసమానతలను రూపుమాపాలంటే బాలికల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని అన్ని రంగాలలో తమ ప్రతిభ కనబరచాలన్నారు. ప్రస్తుత కాలంలో అనేక ఘటనలను చూస్తూనే ఉన్నాం బాలికలు స్వీయ రక్షణ లో తమను తామే ఒక శక్తిగా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సుధా, స్వర్ణ ,సంధ్యారాణి, సాల్కి రజిని, ప్రియాంక, వసంత, కృష్ణకుమారి, సైదమ్మ, రమాదేవి, నశ్రీన్, రమాదేవి, పద్మజ, నాగలక్ష్మి, సుమతి, తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్‌కు గిట్టుబాటు ధర కల్పించాలి

ఈ సందర్భంగా పామాయిల్ పంటలు జరుగుతున్న సంక్షోభాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు రైతులు తెలిపారు. పామాయిల్ పంట గిట్టుబాటు ధర లేక ఇరు రాష్ట్రాల ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష వైఖరి పట్ల రైతాంగానికి అపార నష్టం వాటిల్లుతుందని రైతులు మంత్రి తుమ్మల ముందు వాపోయారు. ప్రస్తుతం ఉన్న 12 వేల చిల్లర రూపాయలు కూలి రేట్లు, ఎరువుల ధరలు అధికంగా పెరగడంతో పాములు రైతులకు గిట్టుబాటు కావటం లేదని తెలిపారు. ఈ క్రమంలోనే పామాయిల్ పంటకు ఇటీవల వైరస్ లు సోకి పంట దిగుబడి తగ్గిపోయిందని మంత్రి తుమ్మలకు తెలిపారు. ఈ దిశలోనే 18000 గిట్టుబాటు ధర అయితే రైతులకు గిడుతుందని తెలిపారు. రైతుల సమస్యను విన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి ప్రభుత్వ సహకారంతో సమిష్టిగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యను పరిష్కరించుకుందామని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుకు, శాసనసభ్యులు జారే ఆదినారాయణకు రైతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఆంధ్ర రైతు సంఘం అధ్యక్షుడు వీరరాఘవరావు, రైతు సంఘం నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రా వసంతరావు, ఎర్రగొర్ల రాధాకృష్ణ, తదితరు పామాయిల్ రైతులు పాల్గొన్నారు.

# గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ఫిబ్రవరి 5 నుండి 8 వరకు జిల్లాలో గావ్ చలో అభియాన్**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి.రంగాకిరణ్**






చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న అన్ని పంచాయతీల్లో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఫిబ్రవరి 5 నుండి 8 వరకు జరగనున్న గావ్ చలో కార్యక్రమాన్ని చేయాలని జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి.రంగాకిరణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం జనతా పార్టీ కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో అభియాన్ జిల్లా కన్వీనర్ చిలుకూరి రమేష్ అధ్యక్షతన జరిగిన గావ్ చలో అభియాన్ వర్క్‌షాప్ బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ నాయకులు గ్రామాల్లో ఒకరోజు బస చేసి, కేంద్రప్రభుత్వ పథకాలను తెలియచేయడంతో పాటు ఆ గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను తెలుసుకుని వాటిని పార్టీకి నివేదించడం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభియాన్ జిల్లా కో కన్వీనర్ ఏనుగుల వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఎస్సి మోర్చా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, అసెంబ్లీ కన్వీనర్లు తిమ్మిరి నరేంద్రబాబు, పొన్నం బిక్షపతి, జిల్లా పదాధికారులు దంతులూరు రామచంద్ర రాజు, ముత్యాల వెంకటేశ్వర్లు, నున్న రమేష్, ఆకుల నాగేశ్వరరావు, బిజెవైఎం వంశీ, అధిమొల రాములు, గొడుగు శ్రీధర్, బైరి నిర్మల, నాగమణి, మండల అధ్యక్షులతో పాటు, అభియాన్ మండల కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. జాతీయ బాలికల దినోత్సవం, జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో స్థానిక మహిళలు, యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న మహిళలు, యువతులు రకరకాల రంగులతో అర్థవంతమైన, ఆకర్షణీయమైన ముగ్గులను వేసి అందరినీ అలరించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి కె.విజయ, ద్వితీయ బహుమతి ఎల్ మౌనిక, మూడో బహుమతి ఎల్.గాయత్రి, శిరీష, కావ్య, సోనులు గెలుచుకున్నారు. వీరందరికీ గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మోతుకూరి పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ సురేందర్ నాయక్, ఉపసర్పంచ్ చేతుల భద్రయ్య, కార్యదర్శి పి శ్వేత, అంగన్వాడి టీచర్ వై పద్మావతి స్థానిక మహిళలు యువతులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి..

**– జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి**




చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపైన "జాతీయ బాలిక దినోత్సవం" సందర్భంగ అవగాహన కల్పించడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. బుధవారం రామవరంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలికలు అపరిచితుల పట్ల జాగ్రత్త ఉండాలని అన్నారు. కార్యక్రమం అనంతరం ఏకలవ్య మోడల్ స్కూల్ హాస్టల్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ, తాగునీటి సౌకర్యం, విద్య తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సౌచాలయాలను శుభ్రంగ ఉంచుకోవాలని ప్రిన్సిపల్ ను న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పాఠశాల ప్రిన్సిపల్ కె.స్వర్ణలత, పిఇటి బాలకృష్ణ, ఉపాధ్యాయులు లావణ్య, హేమని, సరోజ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయిల నరసింహారావుకు ప్రశంసా పత్రం



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో అశ్వరావుపేట నియోజకవర్గ అభ్యర్థి జారే ఆదినారాయణ గెలుపుకు ఇంటింటా ప్రచారంలో ఎనలేని కృషిని అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయిల నరసింహారావుకు (నర్సి) హైదరాబాదులోని గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీప్ దాప్ మున్షి అభినందించి ప్రశంసా పత్రమును అందజేశారు. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచార విభాగంలో ఖమ్మం జిల్లాకి మొదటి స్థానం దక్కగా 5వ స్థానంలో మందలపల్లి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సాయిల నరసింహారావుకు దక్కటం హర్షణీయం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేసి తనదైన శైలిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి గెలుపులో భాగస్వామ్యం వహించిన సాయిల నరసింహారావును రాష్ట్ర పార్టీ అభినందించి రానున్న ఎన్నికలలో, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేన రెడ్డి అభినందిస్తూ సూచించారు.

# ప్రశంస పత్రాన్ని అందుకున్న సాయిల నర్సి

**– అభినందించిన మంత్రి పొంగిలేటి**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – శాసనసభ ఎన్నికలలో అశ్వరావుపేట నియోజకవర్గం అభ్యర్థి జారే ఆదినారాయణను గెలిపించే దిశలో ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించి అభ్యర్థి గెలుపుకు కృషిచేసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్న సాయిల నరసింహారావును గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. రానున్న ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలసిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు రొయ్యల కుమార్ ఉన్నారు.



# అంగన్‌వాడి కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీ పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు అంగన్వాడి కేంద్రంలో బుధవారం అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, తల్లులు, గ్రామపెద్దల సమక్షంలో మండల పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు మోతుకూరి పద్మ, అంగన్వాడి టీచర్ వై.పద్మావతి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లి బిడ్డల ఆరోగ్యం సంరక్షణ గురించి తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తల్లులు గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ సురేందర్ నాయక్, ఉపసర్పంచ్ చేతుల భద్రయ్య, కార్యదర్శి పి.శ్వేత, ఆయా లోకేశ్వరి, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

# కర్పూరి ఠాగూర్‌కు భారతరత్న

**– హర్షం ప్రకటించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కేవీ.రంగాకిరణ్**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బీహార్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కర్పూరి ఠాగూర్ శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ.రంగాకిరణ్ హర్షం ప్రకటించారు. నేడు ఆయన శత జయంతి వేడుకలను బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కొత్తగూడెం నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షులు కురిమెల్ల దుర్గయ్య, వెంకటయ్య, శంకర్ లతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నేడు ఆయన శతా దినోత్సవం సందర్భంగా ఒకరోజు ముందే నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోనే అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడం పట్ల నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఠాగూర్ బీహార్‌కు 2 సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, అనకారిల తరుపున పోరాడి, ఆయా వర్గాల్లో మార్పు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు.

# పీడీఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలి



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 29న భద్రాచలం పట్టణంలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) జిల్లాస్థాయి జనరల్ కౌన్సిల్‌ని విజయవంతం చేయాలని మండల నాయకురాలు సింధు పిలుపునిచ్చారు. బుధవారం గుండాల మండల కేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకురాలు సింధు మాట్లాడుతూ .... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తూ కార్పోరేటు విద్యకు పెద్దపీట వేస్తున్నారని దీని ద్వారా పేదలకు విద్య దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి మతం రంగు పులిమేందుకు నూతన విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరణ చేయాలని చూస్తుందన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామంటూ విద్యారంగానికి ఇచ్చిన హామీలను నీటి మీద రాతలుగా మార్చిందని రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు ఆమోదం తెలుపి ప్రభుత్వ యూనివర్సిటీలను మరింత సమస్య వలయంలోకి నెట్టిందని ఇలాంటి తదితర సమస్యలను నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం, విద్యా కాషాయికరణను వ్యతిరేకిస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉంది అని ఈ క్రమంలోనే భద్రాచలం పట్టణంలో ఈ నెల 29న జరిగే జిల్లా జనరల్ కౌన్సిల్‌ని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పావని, శ్రావణి, సింధు, భాను, తదితరులు పాల్గొన్నారు.

## పుష్పలాంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో మొడియం రాజు రాజమ్మ కుమార్తె పూజ పుష్ప అలంకరణ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పూజను ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా యోగక్షేమాలు అడుగుతూ వారిని పలకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలానాలపై కొరడా ఝులిపించిన పోలీసులు



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వాపురంలోని మణుగూరు – కొత్తగూడెం ప్రధాన రహదారి వెంబడి అశ్వాపురం పోలీసులు సీఐ రవీందర్, ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులు చాలావరకు వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా చలాన్లు విధిస్తారని వాహనాలకు కావాలనే నెంబర్ ప్లేట్స్ లేకుండా కొంతమంది ప్రయాణిస్తున్నారని, అట్టి వారిపై కేసు నమోదు చేస్తూ,పెండింగ్ చలాన్లు ఉన్న చెల్లించకుండా, హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూన్నా వారికి అవగాహన కల్పిస్తూ చలాన్లను అప్పటికప్పుడు కట్టిస్తున్నామనీ, ద్విచక్ర వాహనదారులు వాహనాలను నిర్లక్ష్యంగా నడపరాదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కూడా వాహనాలు నడప రాదని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ చలానాలు ఉండి హెల్మెట్, నెంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణాలు లాంటివి చేయరాదని ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యూత్ ఫర్ పీస్ డే

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ అధికారి కమర్తపు భానుచందర్ ప్రోత్సాహంతో, మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ గురుకుల పాఠశాల, టేకులపల్లి ప్రిన్సిపల్ రాధిక సహకారంతో, ఖమ్మం రూరల్ మండలం దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కాలేజీలో గల గురుకుల పాఠశాలలో యూత్ ఫర్ పీస్ డే నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ ఫర్ పీస్ డే గురించి అవగాహన కల్పించి ఆ తరువాత ర్యాలీ నిర్వహించడం జరిగిది. ఇందుకు సహకరించిన పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్ రాధిక కు నెహ్రూ యువ కేంద్ర తరుపున ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ గాదె మనస్విని, కడారి ఉష పాల్గొన్నారు.



## వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలి

గుండాల సిఐ రవీందర్



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని గుండాల సీఐ రవీందర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాళ్ళను, అతివేగంగా ప్రయాణించే వాళ్లకు, లైసెన్స్, ఇన్సూరెన్సు లేని వాళ్లను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించకుండా రోడ్డుపై నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలన ప్రతి సంవత్సరం కొన్ని వేల మంది మరణిస్తున్నారని, గాయాల బారిన పడి కొన్ని లక్షల మంది ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవటం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. అదేవిధంగా మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, ఎవరైనా 18 సంవత్సరంలు నిండకుండా డ్రైవింగ్ చేసేవాళ్లకు, వారితో పాటు తల్లి తండ్రులతో పాటు ఓనర్ పై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. మానవ శరీరంలో ముఖ్యమైన అవయవం తల అని దానిని సురక్షితంగా ఉంచుకోవాలంటే మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కార్ లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్కూల్ పిల్లల ఆటోలు పరిమితికి మించి ఎక్కించుకో రాదని, మద్యం త్రాగి వాహనాలు నడిపి ఎదుటి వారి మరణంకు కారణమైతే వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా పెండింగ్ చలానాలను వసూలు చేశారు. ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల భారిన పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా బుధవారం అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు రవిచంద్రను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛాన్ని అందజేసి ఆయన అభిమానాన్ని చాటుకున్నారు. వద్దిరాజు రవిచంద్రకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుతో పాటు హరికృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

## మృతిచెందిన పంచాయితీ కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి

– ములకలపల్లి మండల కమిటీ జేఏసీ



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – గుండాల మండలం సాయన పల్లి గ్రామంలో పంచాయతీ కార్మికుడు నీల ట్యాంకర్ తోలుతూ ట్రాక్టర్ బోల్తా పడి చనిపోవడం జరిగింది. పంచాయతీ కార్మికులలో అనుభవం అర్హతను బట్టి డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైసెన్స్ ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ములకలపల్లి మండల కమిటీ జేఏసీ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఈ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని అయినా గాని అధికారులు వారి పని ఎల్ల తీసుకునే విధంగా చూస్తున్నారని, ఇకనైనా ఇప్పుడున్న ప్రభుత్వం అధికారులు పంచాయతీ కార్మికులపై నిర్లక్ష్యం వహించకుండా కార్మికులకు కనీస వేతనం, పిఎఫ్ఎస్ఎస్ సౌకర్యం, హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, చనిపోయిన కార్మికులకి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇప్పించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ములకలపల్లి మండలంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడటానికి 50 వేల పంచాయతీ కార్మికుల కుటుంబాలు స్ఫూర్తి ఉందని డిమాండ్ చేశారు.

## మంత్రిని కలిసిన మండల అధ్యక్షులు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును ఆయన స్వగృహం గండుగులపల్లిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మండలంలో సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు నష్టపరిహారం త్వరగా చెల్లించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో సీతారామ ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం వచ్చేలా చూస్తానని, మండల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భూక్యా చెన్నయ్య, నాయకులు కల్లోజు నరసింహ రావు, ఇళ్ల శ్రీనివాసరావు, ఇనుగంటి ప్రసాద్, మారగాని రవి, తదితరులున్నారు.



# పోడుకు హక్కులిచ్చిందే కాంగ్రెస్

**-పథకాల అమలులో పట్టువిడేది లేదు**
**-అభివృద్ధికి కలిసి పని చేద్దాం**
**-గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రణాళిక - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి 23) మండలంలోని పోడు సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని,వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయాంలో పోడుకు హక్కు కల్పించటం జరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ తెలిపారు. బుధవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు 41మందికి రూ.41.05 లక్షల విలువైన చెక్‌లను అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పోడు కారేపల్లి, కొణిజర్ల ఏన్కూర్ మండలాలలో తీవ్రంగా ఉందని హక్కులున్న పోడులో స్వంతగా బోర్, కరెంట్ ఇచ్చుకునే పరిస్థితిలేదన్నారు. దీనిపై అధికారులతో తీవ్రంగానే చర్చిస్తున్నట్లు తెలిపారు. 10 ఏండ్ల క్రితం రూ.17500 మిగులు బడ్జెట్‌తో తెలంగాణ అవతరిస్తే నేడు కేసీఆర్ కుటుంబం రూ. రూ.7లక్షల కోట్లతో ప్రభుత్వంను అప్పగించిందని ఎద్దేవా చేశారు. బడ్జెట్‌కు లోటు ఉన్నా హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలులో పట్టువీడేది లేదన్నారు.ఇప్పటి ఒక హామి అమలు చేశామని మిగతా అమలుకు కార్యచరణలో భాగంగా దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేయటం జరిగిందన్నారు.ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని, అధికారులు, ప్రతిపక్షం ప్రజల ఆకాంక్షను తీర్చటానికి కలిసి కృషి చేద్దామన్నారు.

**గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రణాళిక**

కారేపల్లి మండలంలో గ్రామీణ రోడ్ల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ అధికారులకు సూచించారు. అప్పాయిగూడెం రైతు వేదికలో జరిగిన కళ్యాణలక్ష్మి చెక్‌ల పంపిణికి వస్తున్న ఎమ్మెల్యేకు అప్పాయిగూడెం, గుట్టకిందిగుంపు గ్రామస్తులు పూలజల్లుతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా లింక్ రోడ్డు సమస్యను ఎమ్మెల్యేకు వివరించటంతో స్పందించిన ఆయన ఐటీడీఏ అధికారులతో మాట్లాడారు.మండలంలో అన్ని లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చుకు కృషి చేస్తానన్నారు.అప్పాయిగూడెంలో నిరుపయోగంగా ఉన్న పోస్టు మెట్రిక్ హాస్టల్‌ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా ఉపయోగించుకోవటానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,సర్పంచ్ అజ్మీర అరుణ, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి తిరుపతిరావు,మండల కోఆప్షన్ ఎండీ.హనీఫ్,ఎంపీడీవో చంద్రశేఖర్, సీఐ తిరుపతిరెడ్డి,ఎస్సై పుష్పాల రామారావు, సొసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ ,జిల్లానాయకులు ఇమ్మడి తిరుపతిరావు,ఎస్సీసెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్,మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్,బానోత్ పద్మావతి, నాయకులు బానోత్ రాంమ్మూర్తి, గుగులోత్ భీముడు,సపావట్ నాగులు, నూనావత్ సాయికిరణ్,గుగులోత్ హర్షానాయక్, తాజుద్దీన్,లావుడ్యా వీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం కాయకల్ప అధికార బృందం పరిశీలించారు. ఆస్పత్రిలోని వార్డులను, గదులను ఆపరేషన్ థియేటర్ లను భోజన సదుపాయాలను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అంది స్తున్న వైద్య సహాయాన్ని రికార్డులను క్షుణ్ణ ంగా పరిశీలించారు. వైద్య అధికారి డాక్టర్ రమేష్ ని ఆస్పత్రికి సంబంధించిన వివరాలను కాయకల్ప అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ అశోక్, అనిత, విజ్జి, డాక్టర్ నవీనకుమార్, కాయకల్ప బృందం పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు





**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా బుధవారం జూనియర్, సీనియర్ స్థాయిలో క్రీడా పోటీలను స్థానిక ఎస్సై సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం, స్నేహభావం పెరుగుతుందని అన్నారు. క్రీడల లో గెలుపు, ఓటములు సహజమని పేర్కొన్నారు. యువత పెడదోవ పట్టకుండా క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని నాయకత్వపు లక్షణాలు ఉంటాయని అన్నారు. క్రీడాకారులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రైజ్ దాత ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివిఎన్. రాజు, గ్రామ పెద్దలు బుర్ర నారాయణ, షేక్ బాజీ నర్సిరెడ్డి, నాగు, పిఈటి ఎస్.కె జారమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,కుటుంబరావు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మర్యాదపూర్వకంగా కలిసిన కొరిపల్లి పల్లి శ్రీనివాస్ మాదిగ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న అవార్డు గ్రహీత కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ హైదరాబాదు తాజ్ డెక్కన్ హోటల్లో జరిగిన మాదిగ ఇంటెక్చుర్స్ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మంత్రి దామోదర రాజనరసింహ కి మెమొరాండం అందించారు రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో మాదిగలకి రెండు పార్లమెంటు స్థానాలు , రెండు ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వాలని జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన రైస్ మిల్లు ప్రారంభోత్సవం

**-ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ రైస్ మిల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల గ్రామంలో మోరంపూడి శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి రైస్ మిల్లును ఎమ్మెల్యే రాగమయి దయానందులు రిబ్బన్ కట్ చేసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. నిరంతరం రైస్ మిల్లు పనిచేస్తూ వ్యాపార అభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే దంపతులు ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు చీకటి రామారావు, గూడూరు మాధవరెడ్డి, పంది వెంకటేశ్వర్లు, మాలోతు రాధాకృష్ణ, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గద్దె శ్రీను, శీలం వెంకటేష్ రెడ్డి, ఈడ కమలాకర్, కావిటి సత్యనారాయణ, పసుమర్తి విశ్వనాద్, పిల్లి నవజీవన్, గోగినేని రమేష్, బాపిరెడ్డి, దొంతు మాధవరావు, కొప్పుల వెంకటేశ్వర్లు, కా విటి శ్రీను, కమలాకర్, పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో అంగన్వాడీ సూపర్వైజర్ సరిత,బీసీ కాలనీ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గురునాథరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బీసీ కాలనీ స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అగత్యాలు గురించి,స్వీయ రక్షణ లో బాలికలు ఒక శక్తిగా అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉమామహేశ్వరి, మేరీ జ్యోతి, మహాలక్ష్మి ,మేరీకాంతం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మేజర్ పంచాయతీ అభివృద్ధిలో సభ్యుల సహకారం మరవలేనిది

## -గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక మేజర్ పంచాయతీ అభివృద్ధిలో పాలకవర్గ సభ్యుల సహాకారం మరవలేమని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ పేర్కొన్నారు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం సర్పంచ్ నవీన్ అధ్యక్షతన చివర సమావేశం ను నిర్వహించారు. సమావేశంలో పంచాయతీ ఆదాయ,వ్యయాలను సభ్యులకు వివరించారు. సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఐదేళ్ల పాటు పంచాయతీ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు తనకు అండగా నిలిచారని అన్నారు. మేజర్ పంచాయతీ లో అన్ని వార్డులను దశల వారీగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పంచాయతీ అభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు అయ్యారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తన పాలకవర్గం హాయంలో మేజర్ పంచాయతీ లో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. తనకు సహకరించిన వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు బొందయ్య శీలం వెంకటలక్ష్మి, పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు,కార్యదర్శి దేవేందర్ ,పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు**

**జనసేన సచ్చు స్రవంత్ ( ఖన్నా ), జనవరి 24 రఘునాధపాలెం మండలం జనసేన మండలాధ్యక్షులు సచ్చు స్రవంత్ ( ఖన్నా ) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు**

# పంచాయతీ నిధుల ఖర్చుల వివరాలు తెలపాలి

## -ఆర్టీఐ ద్వారా వివరాలు కోరిన కాంగ్రెస్ నాయకులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని ముజ్జుగూడెం గ్రామపంచాయతీ నిధులు రాబడి... వినియోగం పై వివరాలు ఇవ్వాలని కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు వేగినాటి లక్ష్మినర్సయ్య డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి కి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....2018 నుంచి 2024 వరకు పంచాయతీ కి వచ్చిన నిధులు,వాటి ఖర్చుల వివరాలు ఇవ్వాలని కోరారు.పంచాయతీ లో నిధులు వినియోగంలో అవకవతవకలు జరిగాయని వివరాలు అందిన అందిన తరువాత తదుపరి కార్యచరణ కు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పంచాయతీలో జరిగిన అధికార దుర్వినియోగం ను బహిరంగగా ప్రజలకు వివరించేందుకు పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కు శ్రీకారం చుట్టినటు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉండమోదుగుల శ్రీనివాసరావు,కన్నీరు వెంకట్ నారాయణ,రేగళ్ల నాగేందర్,షేక్ యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నేలకొండపల్లి ఏఎస్సై కె.కోడేశ్రాచు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...వాహనలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులు, బాధ్యతలను గుర్తుంచుకోవాలని అన్నారు.వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ప్రమాదమని అన్నారు. చిన్న చిన్న తప్పిదాలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతున్నాయని అన్నారు.రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవటంతో అనేక మంది ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపకూడదని అన్నారు.మైనర్లు వాహనం నడపటం నేరమని అన్నారు.బైక్ పై వెళ్లే వారు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని అన్నారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్లో మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. నియమాలు పాటిస్తే సురక్షిత ప్రయాణంతో గమ్యం స్థానాలకు చేరుకోవచ్చు అని సూచించారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు పోలీస్ సిబ్బంది పవర్ మెక్ సిబ్బంది పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో పైతాన్ ప్రోగ్రామింగ్ పై ముగిసిన 5 రోజుల శిక్షణ



**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో పైతాన్ ప్రోగ్రామింగ్ పై గత 5 రోజులుగా టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. శిక్షణను 6 విభాగాలుగా అందించారు. దీనిలో బేసిక్ నుండి అడ్వాన్స్ టాపిక్ పై, ప్యాకేజెస్, డిక్షనరీస్, ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ వంటి టాపిక్స్లో శిక్షణను ఇచ్చారు. వీటితో పాటు ఇన్హెరిటెన్స్, ట్రీస్, ఫైల్స్ వంటి డిమాండ్ ఉన్న అంశాలను చేర్చి విద్యార్థులకు కంప్యూటర్ లో అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి టాస్క్ టెక్నికల్ ట్రైనర్ మహ్మమద్ జాఫర్ పాషా హాజరై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ సమాజంలో చోటుచేసుకుంటున్న నూతన సాంకేతికతను తమ విద్యార్థులు అందిపుచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. అదే విధంగా బహుళజాతి కంపెనీలలో పైతాన్కు ఉన్న డిమాండును అందుకునేలా విద్యార్థులను సిద్ధంచేసేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మంచి డిమాండు ఉన్న పైతాన్ శిక్షణ విద్యార్థులకు ఎంతోగానో ఉపయోగపడిందని, దీనిని భవిష్యత్తులో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం యాజమాన్యం, అధ్యాపకబృంధం నిరంతరాయంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అదిరోహించేందుకు మరియు అత్యధిక ఉద్యోగ అవకాశాలు పెంచుకోవడానికి పలు రకాల శిక్షణలు నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటిని విద్యార్థులు వినియోగించుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదును బాధ్యతాయుతంగా నిర్వహించాలి




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని తహసీల్దార్ అనిశెట్టి. పున్నం చందర్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధ వారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి బూత్ లెవల్ సూపర్ వైజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో రంగోలి, వ్యాసరచన, డిబేట్ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఓటర్లు, ప్రజా ప్రతినిధులతో ప్రతిజ్ఞ నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పుల గురించి ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వార పట్టబద్రులు వందశాతం ఓటుహక్కు నమోదు చేసుకునే విదంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, గిర్దావర్లు లక్ష్మణ్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కట్లా సంతోష్ నివాసానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**వైరాసూర్యమేజర్. న్యూస్ :** కట్ల సంతోష్ నివాసానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్. వైరా బస్టాండ్ పక్కన గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్ నివాసానికి తేనేటి విందుకు బుదవారము ఉదయం వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్. హాజరయ్యారు. అనంతరం రామదాసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంత కష్టపడి కృషి చేసి నా గెలుపులో కీలక పాత్ర పోషించారని వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కట్ల సంతోష్,కల్పన దంపతులు,కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి వారి నివాసానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదేనేటి విందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, పోదిల హరినాథ్, బోళ్ల గంగారావు, పల్లపు కొండలు, గుత్తికొండ వీరబాబు, పాణెం భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ, నంద్రు నాగరాజు, మల్లు రామకృష్ణ, బి డి కే రత్నం, యామాల భాస్కర్, రేచర్ల విశ్వనాథం. సురేష్,షేక్.మోషిన్, అంబటిపూడి నాగరాజు, అంబటిపూడి పెద్దా రవి, వైరా సిఐనూనావత్ సాగర్. ఎస్సై మేడా ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం



**సూర్య వైరా న్యూస్(జనవరి24) :–** మండల పరిధిలోని గొల్లపూడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ జాన్బి విద్యార్థులకు బాల్య వివాహాలు చేయడం చేసుకోవడం నేరమని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు.అనంతరం కిశోర బాలికలకు ఎత్తులు బరువులు రక్త పరీక్షలు నిర్వహించి బాలికలకు ఐరన్ టాబ్లెట్ లు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయ్ బాబు, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి,పద్మ, మనోజ,ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు,పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఉచిత నైపుణ్య శిక్షణ



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:**–కార్మిక శాఖ గుర్తింపు కార్డు కలిగి ఉండి 45 సంవత్సరాల లోపు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ మండలి ద్వారాగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసి) సంయుక్త ఆధ్వర్యంలో ముదిగొండ మండలంలోని చిరుమర్రి రైతు వేదికలో ఈనెల ఆరో తారీకు నుంచి 15 రోజుల ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతున్నది. ఈ శిక్షణను పూర్తి చేసుకున్న కార్మికులకు కార్మిక సంక్షేమ మండలి ద్వారాగ 4500 స్టాయిఫండ్, టీ షర్ట్స్,హెల్మెంట్, నోట్ బుక్,పెన్ను ,బ్యాగ్, మధ్యాహ్నం భోజనం,టీలు, ఎన్ఏసి ద్వారాగా సర్టిఫికెట్ అందించడం జరుగుతున్నది. ఈ సర్టిఫికెట్ ద్వారా గా కార్మికులకు వాళ్లు పని చేసే వృత్తిలో ఒక గుర్తింపు లభిస్తుంది. అదేవిధంగా ఈ సర్టిఫికెట్ ద్వారా గా వివిధ నిర్మాణ కంపెనీలలోను మరియు విదేశాలకు వెళ్ళినప్పుడు అత్యధిక వేతనం పొందటానికి వీలుంటుంది. ఈ శిక్షణలో పాల్గొన్న కార్మికులందరూ కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేయడం జరుగుతున్నది. భవననిర్మాణ కార్మికులకు సంక్షేమ మండల ద్వారాగా ఇటువంటి నైపుణ్య శిక్షణ తరగతులను భవిష్యత్తులో కూడా ఇంకా ఎక్కువ మంది కార్మికులకు అందించాలని ప్రతి కార్మికుడు కూడా కోరుకోవటం జరుగుతున్నది అని ఎన్ఏసి ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్ రాజు,సెంటర్ ఇంచార్జ్ కోంద్రు రాంబాబు తెలియజేయడం జరిగినది.

## నెహ్రూ యువ కేంద్రా ఆధ్వర్యంలో నేషనల్ యూత్ వీక్ లో భాగం గా యూత్ ఫర్ పీస్ డే

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ అధికారి కమర్తపు భానుచందర్ ప్రోత్సాహంతో, మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వారి గురుకుల పాఠశాల, టేకులపల్లి ప్రిన్సిపల్ రాధిక సహకారంతో, ఖమ్మం రూరల్ మండలం దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కాలేజీలో గల గురుకుల పాఠశాలలో యూత్ ఫర్ పీస్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ పీస్ డే గురించి అవగాహన కల్పించి ఆ తరువాత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందుకు సహకరించినందుకు పాఠశాల యాజమాన్యానికి ప్రిన్సిపల్ రాధిక కి నెహ్రూ యువ కేంద్ర తరుపున ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ గాదె మనస్విని ,కడారి ఉష పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

### : ఎమ్మెల్యే రాందాస్









**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం ఏన్కూర్ లోని రైతు వేదికలో 34 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలు ఇప్పటికే అమలు చేశామన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసి ప్రజల్ని మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీటీసీలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను శాలువా కప్పి సత్కరించారు.అనంతరం కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనం నుంచి పాములు హాస్టల్ వైపుకు వస్తున్నాయని, రాత్రిపూట విద్యుత్ సమస్య ఇబ్బంది పెడుతున్నదని, ఇన్వేటర్ కావాలని అడిగారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, ఎంపీటీసీలు చీరాల కృష్ణవేణి, స్వర్ణ శిరీష, గూగులోత్ లచ్చి రామ్ నాయక్, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ వేణుమాధవ్, మేడ ధర్మారావు, చందమామ నరసింహారావు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో నర్సరీలను పరిశీలించిన ఏపీడి శ్రీదేవి





**సూర్య వైరా న్యూస్(జనవరి24):–** ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన నర్సరీని బుధవారం జిల్లా డిఆర్డిఏ క్లస్టర్ ఏపీడి శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెరిగిన మొక్కలను త్వరగా నాటించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు.నర్సరీలో పగిలిన వాటర్ ట్యాంక్ త్వరగా మార్పించి మొక్కలకు నీరు అందేలా చూడాలని అన్నారు. అనంతరం గ్రామంలో 2021 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై పొలాల రైతులను,ఉపాధి హామీ కూలీలను జరిగిన పనులపై వారి ఇండ్లకు వెళ్లి ఆరా తీశారు.ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో అనురాధ,పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ్, ఈసీ కృష్ణ,విజిలెన్స్ అసిస్టెంట్ రాజేష్ స్థానిక పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో ఘనంగా పరిటాల రవి 19 వ వర్ధంతి

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వైరా సూర్యమేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు దివంగత పరిటాల రవి 19 వ వర్ధంతి ని వైరా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం బుధవారం స్థానిక బస్ స్టాండ్ లో నిర్వహించారు. కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోథ్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పరిటాల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పేదలకు పులిహోర పొట్లాలను పంపిణీ చేశారు. టి డి పి వైరా నియోజక వర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు,పట్టణ అధ్యక్షులు కిలారి సురేంద్ర,మునిసిపల్ చైర్మన్ సూత కాని జైపాల్, టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు శీలం వెంకట నర్సిరెడ్డి,బి డి కె రత్నం, మిట్టపల్లి నాగి ఎదునూరి సీతారాములు. సయ్యద్ అతావుల్లా. షేక్ యాకూబ్ పాషా. తదితరులు పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లను సన్మానించిన పే బ్యాక్ సొసైటీ సభ్యులు





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ జనవరి 24** ఖమ్మం నగరం,ఖమ్మం జిల్లా ప్రధాన వైద్యశాల మాత శిశు సూపరింటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన డా. బుంగా బాబు రత్నాకర్ అలాగే ఆర్ఎంఓ. డా. భూక్యా రాంబాబు లను పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, చిలకబత్తిని కనకయ్య ఆధ్వర్యంలో టిఎన్జి ఓస్ మెడికల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పిరంగి శ్రీనివాస్ మరియు జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించి భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ మెమొంటోను అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు, కనకయ్య లు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత మహనీయులు డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ పేదలకు నిరంతరం వైద్య సేవలను అందిస్తూ సమాజ సేవలో ముందున్న డాక్టర్ లకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సవ్వడి సెల్ పాయింట్ వాసు, సీనియర్ జర్నలిస్టులు మోటపోతుల బాబురావు, పప్పుల వేణుగోపాల్, పాగ యోనా, మురళి, పప్పుల నాగేశ్వరరావు, అంజయ్య, రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి

## నివాళులర్పించిన టిడిపి శ్రేణులు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్** జనవరి 24 ఖమ్మం నగరం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, అనంతపురం జిల్లా పెనుగొండ మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశంపార్టీ నాయకుడు క్రీ.శే. పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు, పద్మనాబుల నారాయణరావు, కూచిపూడి జై, కన్నేటి పృథ్వి, నాగండ్ల లక్ష్మణ్, కోలికొండ మురళి, పెంట్యాల వెంకట నరసయ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, బైరు అప్పారావు, బోడెపూడి రవి, గంగవరపు అనంత కుమార్, దామల్ల శివ, ప్రసాద్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు





## హెల్మెట్,సీడ్ బెల్ట్ ధరించాలి. ఎం.వి.ఐ వెంకట పుల్లయ్య.

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: ఏన్కూర్ లోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో బుధవారం రోడ్డు భద్రత అవగాహన సదస్సు జరిగింది. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యార్థులకు సిబ్బందికి అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎం వి ఐ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్ల ఎట్టి పరిస్థితులోను వాహనం నడప రాదని అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని కుటుంబ సభ్యులు ఎంతో బాధను అనుభవిస్తున్నారని అన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు, నిద్రమత్తులో మద్యం, మత్తు పదార్థాలు వాడి నడిపేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. శరీరాన్ని మనసును అదుపులో పెట్టుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలన్నారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెంట్ తప్పక ధరించాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఏదైనా ప్రమాదం జరిగితే వాహనం ఇచ్చిన వారికి నడిపే వారికి శిక్ష పడుతుందన్నారు. అనంతరం కాలేజ్ ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు.

## జగదాంబ మేరమ్మ యాడి ఆలయానికి టైల్స్ వితరణ...



**కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)...** ఎంతో సహృదయంతో ఆలోచించి దైవ సేవే తన పరమార్ధంగా భావించి తన సంపాదనలో దేవుని ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం ఉండాలని గ్రామంలో ఉన్న జగదంశింబ మేరమ్మ ఆలయానికి తేజవత్.కోటి గురుస్వామి టైల్స్ (గ్రానెట్ రాళ్ళు)వితరణగా అందించారు.మండలంలోని అమ్మపాలెం గ్రామంలో గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్నా బంజారా(గిరిజనుల) ఆరాధ్య దైవం శ్రీ జగదాంబ మేరమ్మ యాడి ఆలయానికి అదే గ్రామానికి చెందిన భక్తుడు తేజవత్.కోటి గురుస్వామి టైల్స్ వితరణ గా ఇచ్చి ఆదర్శంగా నిలిచారు.ఆలయ అభివృద్ధి కి తన వంతు ఎల్లా వెళ్లాలా తన సహకారం ఉంటుందని ఆలయాన్నిబుధవారం పరిశీలించిన కోటి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోతీయ, బాణోత్. రామారావు, సీతారాములు, మందనపు. రామారావు, బాణోత్.సైదులు, హరిప్రసాద్,రమేష్, కవిడ.మురళి తదితర భక్తులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపాలి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..** భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా వెంటనే మండలంలోని అన్ని చెరువులు నింపాలని, పాలేరు రిజర్వాయర్ నుండి పాలేరు పాత కాలువ ద్వారా నీటిని విడుదల చేసి పంటలను రక్షించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మంత్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితులలో పంటలకు నీళ్ళు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే భక్త రామదాసు ద్వారా మండలంలోని చెరువులను నింపి పంటలను రక్షించాలని అలాగే పాలేరు పాతకాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు బంధు డబ్బులను రైతు అకౌంట్లో జమ చేయాలని, రెండు లక్షల రైతు రుణమాఫీ న కూడా వెంటనే చేయాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు యడవెల్లి రమణారెడ్డి, మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, మండల కమిటీ సభ్యులు కంచర్ల జగన్మోహన్ రెడ్డి, పందిరి వీరారెడ్డి, అబ్బులు, ఉపేందర్, ముకుంద రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఎర్రుపాలెం సూర్య మెజర్ న్యూస్ :- మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నంద్రు యేసుదానం ఇటీవల మరణించగా వారి కుటుంబానికి బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 32,500 నగదు, యాభై కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జీర్ణించుకోలేని ప్రత్యర్థులు విమర్శలు చేస్తున్నారు

**-మా ఎమ్మెల్యేలను కొనే శక్తి సామర్థ్యాలు మీకు లేవు**

**-పది సంవత్సరాలుగా అధికారంలో లేకపోయినా చె క్కుచెదరని ఆత్మవిశ్వాసంతో కార్యకర్తలు పని చేశారు**

**-కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను**

**వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల**



**ఖమ్మం (సూర్య బ్యూరో)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జీర్ణించుకోవాలని ప్రత్యర్థులు అవాకులు చవాకులు పే లుతున్నారని వ్యవసాయ సహకార చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. బుధవారంక్యాంప్ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గబూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బి.ఆర్.ఎస్ పార్టీనీ ఉద్దేశించి హాట్ కామెంట్స్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కొంటాం త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూలిపోతుంది అంటూ అహంకార పూరితంగా వ్యాఖ్యలు చేస్తున్నారు కానీ మమ్మల్ని,మా పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే శక్తి సామర్థ్యాలు మీకు లేవు అని ఎద్దేవా చేశారు.మేము గేట్లు తెరిస్తే మీ పార్టీ బంగాళాఖాతంలో కలిసి పోతుందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.గత పది సంవత్సరాలుగా అధికారం లేకపోయినా చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో ఎన్ని నిర్బంధాలు,అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యేజెంట్లను కూడా దొరకనివ్వం,నయాన,భయాన,డబ్బుతో లొంగదీసుకుంటాం అని భీరాలు పలికినా,ఏటువంటి ప్రలోభాలకు,భయాలకు లొంగకుండా ప్రత్యర్థికి దిమ్మ తిరిగేలాగా యాభై వేల పైచిలుకు మెజారిటీతో నన్ను గెలిపించిన బూత్ లెవల్ యేజెంట్లకు కార్యకర్తలకు నా జన్మాంతం రుణపడి ఉంటానని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కష్టపడి,అవినీతి,అక్రమ,దుర్మార్గపు పాలన అంతమొందించడం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టీ పోరాడిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం దక్కాలని,వారి అనుమతి లేకుండా కొత్త వారిని పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని అన్నారు.గత ప్రభుత్వంలో జరిగినట్లు అవినీతికి,అక్రమాలకు తావులేకుండా నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు చేరెలాగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకోండ రాధా కిషోర్,సాదు రమేష్ రెడ్డి, నాగండ్ల దీపక్ చౌదరి,షేక్ అబ్దుల్ రషీద్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి- టిపిటిఎఫ్....



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) – విద్యారంగ పురోగతి, శాస్త్రీయ విద్యా విధానం, కామన్ స్కూల్ సిస్టం, శాస్త్రీయ వేతన వ్యవస్థ, ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు సుమారు ఎనిమిది దశాబ్దాల నుండి నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో జరగబోయే రాష్ట్రస్థాయి ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి పిలుపునిచ్చారు.... బుధవారం విద్యా వైజ్ఞానిక మహాసభలకు సంబంధించిన గోడపత్రిక, స్టిక్కర్లు, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన అనంతరం మునిగడప రామాచారి మాట్లాడుతూ... అందరికీ అవాంతరాలు లేని సమాన విద్య ప్రజల హక్కు అని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంతరాల విద్యను ప్రోత్సహించడం వలన సమాజంలో అంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. కొఠారి కమిషన్ సూచనల మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు సరిపడా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నియమాల ప్రకారం అందరికీ ఒకే రకమైన సమానమైన, నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం విద్యను అంగడి సరుకుగా మార్చిందని, ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం 2020 ప్రైవేటీకరణను, కార్పోటీకరణను బలోపేతం చేసే విధంగా ఉన్నదని, ప్రజాస్వామ్యం సామ్యవాదం, లౌకిక తత్వం, ఫెడరలిజం లాంటి రాజ్యాంగ లక్ష్యాలకు తిలోదకాలు ఇచ్చి, ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం తన గుప్పిట్లోకి తీసుకోవాలని కుట్ర జరుగుతుందని, మెరిట్ పేరుతో రిజర్వేషన్ల రద్దుకు పోనుకున్నదని సిలబస్ హేతుబద్ధీకరణ పేరుతో విద్యలో ఆశాస్త్రీయ అంశాలను చెప్పించడం జరుగుతుందని ఈ విధానాలు సమాజానికి ఆరోగ్యం కాదన్నారు. మొదటిరోజు ఆరంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, విశిష్ట అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి సీతక్క జి.హరగోపాల్, ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన లు హాజరవుతారని,వక్తలుగా బుర్ర రమేష్, ప్రొ.కోదండరాం, ఏ.నరసింహారెడ్డి, ప్రొ. కాసిం, చందనా చక్రవర్తి, ఎన్.వేణుగోపాల్, వై.అశోక్ కుమార్, వి.మనోహర్రాజు పి.ప్రసాద్, టి.రమేష్, బి.సంధ్య, విమలక్క, రవీందర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని మునిగడప రామాచారి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జి.హరిలాల్ రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాదరావు జిల్లా కార్యదర్శి డి.ఉమాదేవి వివిధ మండలాల ఉపాధ్యాయులు ముత్తమ్మ, రాములు, నాగభూషణం, ముత్తయ్య, రమేష్, లక్ష్మి, చంద్రకళ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

– ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం

– నేడు అన్ని రంగాలలో బాలికలదే పైచేయి

– తల్లిదండ్రులు ఆడ మగ అనే తార తమ్యం లేకుండా సమానత్వాన్ని పాటించాలి





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – కొత్తగూడెం విద్యా విభాగం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు బుధవారం స్థానిక నేతాజీ హై స్కూల్ నందు జరిగిన బాలికల దినోత్సవం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో బాలికలదే పైచేయని, నేటి బాలికలే రేపటి మహిళల పాత్ర పోషిస్తారని అన్నారు. నేడు మహిళలలే అన్ని రంగాలలో కీలకపాత్ర పోషిస్తున్నారని వారన్నారు . భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ దేశంలోనే అత్యున్నత పీఠాన్ని అధిరోహించాలని బాలికలను చిన్నచూపు చూస్తే అత్యున్నత స్థానంలో మహిళలు ఉండే వారే నా అని వారన్నారు. తల్లిదండ్రులు ఆడ ,మగ అనే తారతమ్యం లేకుండా పిల్లలను చదివించి బాలికలను ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల అనేక చట్టాలు ఉన్నాయని ఆ చట్టాలను ఉపయోగించుకోవడంలో మహిళలు చైతన్యవంతం కావాలని ఇవాళ మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్, ఆస్తిలో సమాన వాటా ఇలా అనేక చట్టాలు మహిళలకు రక్షణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం ,విద్య ,పౌష్టికాహారం అమలు చేయబడుతున్నాయని విద్య సామాజిక ఎదుగుదల అంశాలపై శ్రద్ధ వహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్రౌపతి, జండర్ ఆఫీసర్ జహీదా, సూపర్వైజర్ సీత, అంగన్వాడీ టీచర్స్ సరోజ భూక్య శ్రీదేవి, రమాదేవి ,షహనాజ్ బేగం, రజిత వానిశ్రీ, నేతాజీ స్కూల్ టీచర్స్ సీత ,ఇందిర, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో బహిరంగ వేలం పాట..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసుకునే షాపుల కొరకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకొని మార్చి 7 నుండి 9 వరకు ఆలయ ప్రాంగణంలో టెంకాయలు– పూజా సామాగ్రి అమ్ముకొనుట, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుట, లడ్డు– పులిహోర ప్రసాదం అమ్ముకొనుట, కూల్ డ్రింక్స్– ఐస్ క్రీమ్ షాపుల నిర్వహణ, శివాలయ వెనుక భాగంలో గల మామిడి చెట్ల పాలసాయపు హక్కు కొరకు, జనవరి 27 తేదీ ఉదయం 10 గంటలకు శివాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం పాట నిర్వహించబడునమని తెలిపారు. వేలం పాటలో పాల్గొనాదలచిన వారు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయానికి రంగులు– సున్నాలు సరఫరా చేయుట, రంగులు– సున్నాలు వెయ్యటానికి లేబర్ చార్జీలు, పూలదండలు– అలంకరణకు పూలు సరఫరా చేయుట, టెంటు సామాగ్రి సరఫరా చేయుట, లైటింగ్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేయుట, డెకరేషన్ క్లాత్ సరఫరా చేయుట, శివరాత్రి సందర్భంగా 3 రోజులు అన్నదానాలకు వంట చేయుట, ఉత్సవాలకు పారిశుధ్య కూలీల సప్లై వాటికి 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు పూర్తి చేసి కొటేషన్ను జనవరి 27న స్వీకరించబడతాయని తెలిపారు. ఆసక్తిగల షాపు నిర్వాహకులు సమాచారం కొరకు 9959108107 ఫోన్ నెంబర్ సంప్రదించాలన్నారు.

# మానవత్వం చాటుకున్న పాల్వంచ సీఐ



గోల్డెన్ హావర్లో స్పందించి క్షతగాత్రున్ని ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించిన అధికారి....

బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) – రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే గుర్తించి క్షతగాత్రులను దగ్గర్లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తే ప్రాణాపాయ స్థితిలో నుంచి వారు బయటపడే ఆస్కారం ఉంటుంది. ప్రమాదం జరిగిన సమయానికి క్షతగాత్రులకు వైద్యం అందించిన సమయానికి మధ్యలో ఉండేదే గోల్డెన్ హావర్.. ఎంతో విలువైన ఈ గోల్డెన్ హావర్లో ఓ నిండు ప్రాణాన్ని కాపాడి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. పాల్వంచ సీఐ వినయ్కుమార్. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి మొరంపల్లి బంజర్ నుంచి పినపాక పట్టి నగర్ వైపు ప్రయాణిస్తున్నాడు. అదే సమయంలో పాల్వంచ వైపు నుంచి భద్రాచలం వస్తున్న గుర్తుతెలియని ట్రాలీ ఆటో అది ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనదారుడు రోడ్డుపై పడడం, అతని తలకు బలమైన గాయం అవ్వటం, రక్తస్రావం ఏర్పడడంతో స్థానికులు ఏం చేయాలా అని సందిగ్ధంలో ఉన్నారు. సరిగ్గా ఇదే సమయంలో పాల్వంచ నుంచి బూర్గంపాడు పోలీస్స్టేషన్కు బయలుదేరిన పాల్వంచ వినయ్ కుమార్ వెంటనే తన వాహనాన్ని నిలిపి పరిస్థితిని గమనించి క్షతగాత్రున్ని స్వయంగా తన వాహనంలో ఎక్కించుకొని మొరంపల్లి పిహెచ్సికి తరలించారు. వెంటనే చికిత్స అందించాలని వైద్యులను కోరడంతో స్పందించిన వైద్యులు అతనికి చికిత్స అందించారు. సకాలంలో క్షతగాత్రున్ని వైద్యశాలకు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానికులు, సంఘటన స్థలంలో ప్రత్యక్షంగా చూసినవారు సీఐ వినయ్కుమార్ స్పందించిన తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదుకు ప్రచారం నిర్వహించాలి

– మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి స్థానానికి జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు ను నమోదు చేసుకోవడానికి అధికారులు తగు ప్రచారం నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా బుదవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటివరకు అవగాహనలేమి కారణంగా పలువురు పట్టభద్రులు ఓటు హక్కు కోసం నమోదుచేసుకోలేదని పేర్కొన్నారు. కరపత్రాలు, వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కును నమోదు చేసుకొనే ఫోరం –18 కొన్ని తహశీల్దార్ కార్యాలయాలలో అందుబాటుల్లో లేవని, దరఖాస్తు ఫారం కొరకు తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్తే ఆన్లైన్ లో నమోదు చేసుకొని రమ్మని సూచిస్తున్నారని, ఆన్లైన్ చేసుకోవడానికి నెట్ సెంటర్లో 50 నుండి 100 రూపాయలు వరకు తీసుకుంటున్నారన్నారు. ఫిబ్రవరి 6 తో నమోదుకు గడువు తేదీ ముగుస్తున్నందున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పట్టభద్రుల ఓటు నమోదుకు తహశీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు తగు ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# సనప వంశీయుల సమ్మేళనం





**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) –** బుధవారం మండల పరిధిలోని చెట్టుపల్లి పంచాయితీ కేంద్రంలో గల సనప వంశీయుల ఆరాధ్య దైవం అయిన గోవిందరాజు గద్దెలను తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ సందర్శించారు. గోవిందరాజు జాతరపై సనప వంశీయుల తో సమ్మేళనం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సనప వంశీయులు అనే పేరు ఎలా వచ్చిందో సనప వంశీయులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి ఆదివాసి చరిత్ర తెలవాలనే ఆలోచనలతో ఈ మారుమూల ప్రాంతమైన చెట్టుపల్లిలో ఈ కార్యక్రమం జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి సనప వంశీయులు భారీ ఎత్తున చేరుకున్నారు. మేడారం జాతర ముగిసిన 16 రోజుల తర్వాత గోవిందరాజు జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. అసలు జాతర ఎందుకు వచ్చింది, ఎందుకు చేసుకుంటున్నామని దానిపై ప్రత్యేక సమావేశం జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ కోటేశ్వరరావు, కాకా నర్సింగరావు, సనప రాంచందర్, సనప స్వామి సనప కోటేశ్వరరావు, సనప శ్రీను, సనప రాంబాబు, సత్యం, సుగుణరావు, జగ్గారావు, సుక్కరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12వ తేదీలలో ఖమ్మంలోని నయాబజార్ పాఠశాల ఆవరణలో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్‌నాయక్ కోరారు. రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను అధికసంఖ్యలో ఉపాధ్యాయులు, మేధావులు, విద్యాభిమానులు హాజరై విజయవంతం చేయాలని, బుధవారం టేకులపల్లి లోని జిహెచ్ఎస్ లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ సంతు చేతుల మీదుగా జరిగిన రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,విశిష్ట అతిథులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అతిథులుగా ప్రొఫెసర్ జగన్మోహన్ సింగ్,ప్రొఫెసర్ జి.హరగోపాల్,బుర్రా వెంకటేశం, ఏ.శ్రీదేవసేన, వక్తలుగా బుర్రా రమేష్, ఏ.నరసింహారెడ్డి ప్రొఫెసర్, సి.కాశీం, ప్రొఫెసర్ కోదండరాం, ఎన్.వేణుగోపాల్, చందనా చక్రవర్తి, పి.ప్రసాద్ హాజరవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని తీసుకురావాలని, అసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత పాలకులు ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహించారని, కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే 22 వేల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డిఎ లను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై దృష్టి పెట్టి వెంటనే నిర్వహించాలని, జీవో 317 లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్పౌజ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,గిరిజన సంక్షేమ శాఖ మరియు కేజీబీవీ లలో పనిచేస్తున్న సిఆర్టిలను రెగ్యులర్ చేసి ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ శాఖ కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కరరావు, రమణ, ఉపాధ్యాయులు మోహన్ రావు, శ్రీనివాసరావు, లాలు, రవీందర్, సురేష్, శ్రీదేవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవు




**– భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం బ్రిడ్జి సెంటర్ లో వాహనదారులకు రోడ్డు భద్రతపై ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులు పాటించాల్సిన నియమాలు, వెంట ఉంచుకోవాల్సిన పత్రాలపై అవగాహన కల్పించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చేలా ఆటోలను నడపాలని సూచించారు. నిర్లక్ష్యమే ప్రమాదానికి దారి తీస్తుందన్నారు. ప్రమాదం జరగకముందే అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రైవర్లు నిద్ర వచ్చినప్పుడు వాహనాన్ని ఎవరికీ ఇబ్బంది లేకుండా నిలుపుదల చేసి, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రహదారి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియమాల పై ఆయన అవగాహన కల్పించారు.బైక్ నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి ఎట్టిపరిస్థితుల్లో వాహనాలు నడుపకూడదని నడిపితే వారిపై కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు... త్రిబుల్ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ సర్కిల్లో సీఐ ఆధ్వర్యంలో వాహనాలు శోధాలు



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వాపురం మండల సెంటర్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అశ్వాపురం పోలీస్ సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సైలు సురేష్, తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలను, లైసెన్స్ లేని వారిపై, ఎల్ఈడి లైట్లు అమర్చిన వాహనాలు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేసి వారిపై కేసులు నమోదు చేశారు.

## పోలీస్ అధికారులను సన్మానించిన అంబేద్కర్ యూత్ సభ్యులు.



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ఏడుల్ల బయ్యారం సిఐ కె.శివ ప్రసాద్ ను, ఏడూళ్ళ బయ్యారం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన టీ.వెంకటప్పయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానించిన దుగినేపల్లి అంబేద్కర్ యూత్ బృందం అధ్యక్ష్యులు పంతగాని సంపత్‌కుమార్, ఉపాధ్యాక్షులు బోడ లవకుమార్, కార్యదర్శి బోడ ముత్తేశ్వర్ రావు, అంబేద్కర్ యూత్ సభ్యులు పంతగాని సామ్రాట్, కాపుల ప్రేమ్‌కుమార్, సిద్ధి సాయిచరణ్, సాధనపల్లి అఖిల్, రాహుల్, దాసరి నర్సింమ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా వద్దిరాజు పుట్టినరోజు వేడుకలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణ బిఅర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణభవన్) లో రాజ్యసభ సభ్యులు, గాయత్రి గ్రానైట్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా బిఆర్ యస్ పార్టీ నాయకులు ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఆదేశం మేరకు వద్దిరాజు జన్మదిన కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందనీ భవన్ నిర్వాహకులు మునాఫ్ తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేకల మల్లేష్ , సిహెచ్.రమేష్, కోటగిరి రాజు, భరత్, మునాఫ్, యశ్వంత్, మురదలి బాబా, చరణ్, గోపి, భాస్కర్, అరుణ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

